# పెద్దల్లుడు

"పెద్దమ్మాయ్! ఎప్పుడు వచ్చావే హైద్రాబాద్ నుండి? చిన్నాడు, కోడలు బాగున్నారా?" అంటూ గాలి దుమారంలా కూతుర్ని నిలదిస్తూ లోపలికి ప్రవేశించింది సావిత్రమ్మ. 'అమ్మో! మీ అమ్మ వస్తున్నట్లుంది' అంటూ గబగబా చొక్కా తీసుకుని, ఆదరా బాదరాగా తొడుక్కుంటూ పెరటి తలుపు నుండి బయటపడ్డాడు భాస్కరావు గారు.

"రా అమ్మా! ఎలా వచ్చావే? ఒక్కదాన్ని ప్రయాణాలు చెయ్యవద్దన్నాడు కదూ డాక్టరు!" అంటూ ఎదురు వచ్చింది రమ.

'ఆ మీరూ పెద్దాళ్ళైపోయారు. పైగా ప్రయాణం చేసి వచ్చారు. అది సరేగానీ, చిన్నాడు ఎలా ఉన్నాడే? ఒక్కసారి చూడాలని ఉంది" అని వాపోయారు సావిత్రమ్మగారు.

"బాగానే ఉన్నాడమ్మా! వీలు చూసుకొని వస్తానన్నాడు" అంది రమ.

"నువ్వలా చెప్పడమేగానీ, వాడు ఏనాడైనా ఇటు తిరిగి చూశాడా? ఇంతకీ నీ కోడలు కాలిరిగిందనికదా వెళ్ళావు. లేచి తిరుగుతోందా?" అని తల్లి అడగగానే –

అమ్మయ్య! ఇప్పటికైనా అమ్మకి నేను గుర్తు వచ్చాను అనుకుంటూ,

"బానే ఉందమ్మా! లేచి తిరుగుతోంది. ఇంకా ఉందామంటే మీ అల్లుడుగారు ఇంక ఉండలేను, తోచటంలేదు అని తీసుకు వచ్చేశారు" అని, 'లేమ్మా! భోజనం చేద్దాం' అని తల్లిని లేవదీసింది.


"మీ ఆయన భోజనం అయ్యిందా అమ్మాయ్! ఇంత నడి ఎండలో నడిచి ఎక్కడికి వెళ్ళాడు?" అని అడిగింది సావిత్రమ్మ.

"ఎవరో స్నేహితుడు పిలిచారంటే వెళ్ళారులే. ఆయన భోజనం అయ్యింది" అని సమాధానమిస్తూ భోజనం వడ్డించింది రమ.

**శైలజా రాంషా**



# శ్రీమతి శైలజామిత్రకు అభినందన



**ఉత్పల సత్యనారాయణాచార్య, పోతుకూచి సాంబశివరావు, శైలజామిత్ర, డా.సి. నారాయణరెడ్డి, తిరునగరి, డా. పోరంకి దక్షిణామూర్తి**

విశ్వసాహితి శ్రీ త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళా వేదికలో సాహితీ అభినందన సభ జరిగింది. ఇటీవలే కేంద్ర సాహిత్య అకాడమి సహకారంతో తమిళనాడు పర్యటించి అక్కడి కవులను, రచయితలను కలిసి సాహిత్యపు తీరుతెన్నులు తెలిసికొని అక్కడి అనుభవాలను పంచుకుంటున్న శ్రీమతి శైలజామిత్రను డా. పోతుకూచి సాంబశివరావు సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అభినందించారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన డా. పోరంకి దక్షిణామూర్తి, గండికోట సోమయాజులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంస్థ పక్షాన డా. ఉత్పల సత్యనారాయణాచార్య, శ్రీ తిరునగరి, శ్రీమతి శైలజామిత్రలను ముఖ్య అతిథి డా. సినారె ఘనంగా సత్కరించారు.

సాయంకాలం దాకా బయట తిరిగి అత్తగారు వచ్చారనే ఆలోచన రావడంతో ఇంక వెళ్ళి ఆవిడని చూడాలి అనుకుంటూ ఇంటి ముఖం పట్టారు భాస్కరావుగారు అత్తగారి రాక వెనుక కారణాలను ఆలోచించుకుంటూ...

సావిత్రమ్మగారితో చిక్కేమీ లేదుగానీ, ఆవిడకి పుత్రవాత్సల్యం ఎక్కువ. హైద్రాబాద్‌లో ఉండే కొడుకు అంటే ప్రాణం. పూనా నుండి వస్తూ, హైద్రాబాద్‌లో దిగుతామని, అదీ తన కొడుకింట్లో దిగి ఉంటామని ఆవిడ ఉద్దేశ్యం. అక్కడికెళితే చల్లటి మంచినీళ్ళు కూడా పోయరు. భార్యాభర్తల ఇరువురి మనస్తత్వాలూ ఒక్కటే. 12 గంటలకు వెళితే భోజనం చేసి వచ్చారు అని అనుకుంటుంది ఆ ఇల్లాలు. పొద్దుట 8 గంటలకు వెళితే, భోజనానికి వెళ్ళి పోతారు అని అనుకుంటుంది మా అత్తగారి కోడలు. అసలు హైద్రాబాద్‌లో దిగడానికి కారణం మా స్నేహితుడు, ఆత్మీయుడు అయిన కామేశ్వర్రావుని చూడడానికి. అక్కడ అందరూ ఎంతో సంతోషంగా రిసీవ్ చేసుకుంటారు. ఉన్నన్ని రోజులు, అతిథులను ఆత్మీయంగా చూస్తారు. ఆ ఇంట్లో కామేశ్వర్రావు పిల్లలు, మనవళ్ళు ఎంతో హాయిగా పలకరిస్తారు. తాతగారి స్నేహితులపట్ల అంత గౌరవాన్ని ప్రకటించే స్నేహితులు అరుదు. అలాంటి స్నేహితుడి దగ్గర దిగకుండా, చూడగానే మొహం చిట్లించుకునే నాగేశ్వర్రావు దగ్గర దిగాలని ఎలా మనసొప్పుతుంది? అత్తగారికి వాళ్ళ సంగతి తెలిసి కూడా, వాళ్ళింటికి వెళ్ళలేదంటే, 'ఎందుకు వెళ్ళలేదు, ఏమిటి? మీకు మర్యాదలు తెలీవు' అంటూ సురసురలాడుతారు. పెళ్ళైననాటి నుండి పెద్దల్లుడుగా ఆ ఇంటి బాధ్యతలన్నీ నెత్తిమీద వేసుకొని చేశాడు. డబ్బు అత్తగారిదే కానీ, దానిని ఆమె పిల్లల భవిష్యత్తుకి ఉపయోగించి, మరదళ్ళందరికీ మంచి సంబంధాలు చేశాడు. ఒక్కగానొక్క బావమరిది. ఈనాడు స్టేట్ గవర్నమెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా మంచి పొజిషన్‌లో ఉన్నాడంటే తను చిన్నప్పట్నించీ నూరిపోసిన లెక్కలే. ఈనాడు వాడు ఆత్మీయులకు గుక్కెడు కాఫీ ఇవ్వడానికి లెక్కలేసుకుంటున్నాడు అని స్వగతంలో గతం మననం చేసుకుంటూ, ఇల్లు సమీపించడంతో లోపలికి అడుగుపెట్టాడు.

"ఏమయ్యా! కాఫీ వేళకు కూడా వచ్చేవుకాదు, నిన్ను చూసి వెళ్దామని ఆగాను. ఇప్పుడు కాస్తా చీకటిపడింది" అని అల్లుడిని పలకరించారు సావిత్రమ్మగారు.

"చాలా రోజుల నుంచి ఊళ్ళో లేం కదండీ! స్నేహితులందరినీ కలిసి వచ్చేటప్పటికి ఈవేళ అయ్యింది. మీ ఆరోగ్యం ఎలా ఉంది?" అని అడగగానే, "నేను బాగానే ఉన్నాను నాయనా. పూనాలో కొడుకు, కోడలు బాగున్నారా? వచ్చేటప్పుడు హైద్రాబాద్‌లో దిగారట కదా? చిన్నాడు బాగున్నాడా?" అని అడిగారు. వస్తున్న నిట్టూర్పును ఆపుకుంటూ, పైకి ప్రశాంతంగా, "ఆ అందరూ బాగున్నారు. నాగేశ్వర్రావు మీ కోసం చీరేదో పంపినట్లున్నాడు" అని సమాధానమిచ్చాడు.

"ఆ ఇచ్చింది లేవయ్యా! చీర, నాకీ వయస్సులో ఎందుకు చెప్పు, దాన్ని పెద్దమ్మాయినే తీసుకోమన్నాను. ఇటువైపు ఒక్కసారైనా తొంగి చూశాడా? 5, 6 సంవత్సరాలైంది కదూ! వాడు వచ్చి" అంటూ బాధపడ్డారు సావిత్రమ్మగారు. ఇంతలో రమ బయటకు వచ్చి, "కాఫీ తాగుతారా? కాసేపాగి భోజనం చేస్తారా?" అని అడిగింది. "ఈపాటికి కాఫీలు చాలాసార్లే అయి ఉంటాయి. ఒక అరగంట ఆగి భోజనం పెట్టు" అని కూతుర్ని పురమాయించింది సావిత్రమ్మ. ముసిముసిగా నవ్వుకుంటూ లోపలి కెళ్ళింది రమ.

"వెళ్ళు నాయనా! మొహం అదీ కడుక్కొని భోజనం చేయి" అంటూ అల్లుడికి ఆర్డరేసింది సావిత్రమ్మ. బ్రతుకు జీవుడా! అనుకుంటూ బెడ్ రూమ్‌లోకెళ్ళాడు భాస్కరావుగారు.

రెండు రోజులు ఉండమని ఎంత బతిమిలాడినా వినకుండా, మర్నాడు ప్రొద్దున్న బయలుదేరింది సావిత్రమ్మ. వెళ్ళడమే కొంత నీరసంగా వెళ్ళారు. 4 రోజుల తరువాత సావిత్రమ్మగారికి ఒంట్లో బాగోలేదని కబురొ

చ్చింది భాస్కరరావుగారికి. వెంటనే భార్యాభర్తలు బయలుదేరి వెళ్ళారు. అప్పటికి మాట్లాడుతూనే ఉన్నారుగానీ, మంచంలోంచి లేవటం లేదు సావిత్రమ్మగారు. కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్న రమని పిలిచి దగ్గరగా కూర్చోబెట్టుకున్నారు.

"పెద్దమ్మాయ్! నిన్ను చూడగలనో లేదో అని భయపడ్డాను. నిన్ను నేను పెంచలేదు, మా అమ్మే పెంచింది. ఆవిడలో ఉన్న ప్రేమంతా నీలో నింపింది. అందుకే అందరినీ సరిసమానంగా ప్రేమించావు. నీవు, అల్లుడు కలిసి, ఈ కుటుంబాన్ని ఎన్నో ప్రమాదాలనుండి రక్షించారు. చిన్నవాళ్ళు ఎలా ప్రవర్తించనీ, మిమ్మల్ని ఎంత అవమానపర్చనీ, మనసులో ఏమీ పెట్టుకోకుండా, వాళ్ళని పైకి తీసుకువచ్చారు. వాళ్ళ ప్రవర్తనలో నేనెక్కడ నొచ్చుకుంటానో అని ఎక్కడా బయటపడకుండా, వాళ్ళ పేరుతో నాకు చీరలు కూడా కొనిపెట్టారు. ఇవన్నీ నాకు తెలిసినా, నేనెప్పుడూ, మిమ్మల్ని గూర్చి బాధపడేదాన్ని కాదు. మీరు సాధ్యమైనంత వరకు అందరికీ సహాయం చేసే సహృదయులు, మీకు ఏ ఆపదా వాటిల్లదని నా నమ్మకం. కానీ మిగతా పిల్లలు అలా కాదు. వారిలో ఎంతో అసూయ, ఈర్ష్య, కల్మషం ఉన్నాయి. అందుకే వారు ఎప్పుడూ ఏదో ఒక బాధలో ఉంటారు. అందరూ తొలి కాన్పులో అబ్బాయి అయితే గొప్పగా చెప్పుకుంటారు. కానీ మొదట నీలాంటి కూతురు పుట్టి, ఇంత మంచి అల్లుడు దొరికితే, అంతకన్నా అదృష్టం ఏం ఉంటుంది?" అంటూ ఆయాసపడసాగింది సావిత్రమ్మ.


"నెమ్మదిగా ఉండండి, నేను డాక్టరుని తీసుకువస్తాను" అంటూ బయలుదేరిన భాస్కరరావుని ఆపి, "నీ మీద ఇంకొక బరువు కూడా పెడుతున్నాను. ఇందులో నా కోరిక కూడా ఉంది. ఇది నీకు తెలుపకుండా పోతానేమోననీ, ప్రాణాల్ని, ఉగ్గబట్టుకున్నాను" అన్నారు సావిత్రమ్మగారు.

వెంటనే అత్తగారి పక్క దగ్గరకు వచ్చి నిలబడి, "చెప్పండి," అని అడిగాడు భాస్కరరావు.

"నా ప్రాణం పోయిన తరువాత నా అంత్యక్రియలు నీవే నిర్వర్తించాలి" అని అడిగారు సావిత్రమ్మగారు.

## 'ఖల్ నాయక్'తో ప్రేమ కలాపాలు!

సమీరారెడ్డి సంజయ్‌దత్‌తో ప్రేమలో పడిందన్నది బాలీవుడ్ ఉవాచ. సినిమాల్లేక పోయినా హీరోలతో అదే పనిగా పార్టీలకూ పబ్బాలకూ తిరిగే ఈ అమ్మడు, ఈ మధ్య సంజయ్‌దత్‌తో చాలా చనువుగా ఉంటోందని ముంబాయి సినీ జనాలు చెవులు కొరుక్కుంటున్నారు. ఖల్‌నాయక్‌తో చతుర్లాడవద్దని సమీరకి జాగ్రత్తలు చెబుదామా!



"మీ అనుమతితో మీ కోరిక నెరవేర్చడానికి నాకేవిధమైన అభ్యంతరమూ లేదు, కానీ మీకు పుత్రుడు ఉండగా నేను ఈ విధి నిర్వర్తించడం ధర్మసమ్మతమో కాదో!" అని సందేహం వెలిబుచ్చాడు భాస్కరరావు.

అక్కడే వున్న పూజారిగారు వచ్చి, "ఏమీ ధర్మసందేహం లేదు నాయనా. పుత్రుడు పున్నామ నరకం తప్పిస్తాడని అంటారుగానీ, పున్నమనరకం తప్పించువాడు పుత్రుడే అవుతాడు. 40 సంవత్సరాలుగా ఈ కుటుంబంతో నువ్వు పంచుకొన్న బరువు బాధ్యతలు ఈ ఊరందరికీ తెలుసు. నీలాంటి ఉత్తముడి చేతిలో అంత్యక్రియలు చేయించుకోవాలనే కోరిక కలగడం నిజంగా ఆవిడ అదృష్టం. కొడుకే తలకొరివి పెట్టాలనడం, ఎందుకంటే వ్యావహారికమైన ఆస్తిపాస్తుల పంపకాలకు గొడవ రాకూడదని. అంతే తప్ప మరేమీ కాదు. నీవు అలాంటి విషయాలను ఆశించవని తెలుసు" అని అనగానే రమ కూడా కలుగజేసుకుని, "మా నాన్న పోయేటప్పటికి మేమంతా చిన్నవాళ్ళం. నేను అమ్మమ్మ దగ్గరే పెరిగాను. అమ్మ ఎంతో శ్రమకోర్చి అందరినీ పెంచింది. మీరు కూడా ఆలోచించుకొని ఒక నిర్ణయానికి రండి. ప్రతి మనిషికీ తన అంత్యక్రియల విషయంలో ఎంతో కొంత స్వేచ్ఛ ఉండాలనేది వాంఛనీయమేగానీ, అక్రమమేమీ కాదు. మీకు చెప్పగలిగినంత శక్తి నాకు లేదుగానీ, మీ అంగీకారం నాకు సంతోషమే" అంది.

"ఇందులో అభ్యంతరకరమైనదేదీ లేదు. ఆవిడ కోరిక ప్రకారమే కానిద్దాం" అని అంగీకారం తెలియచేయగానే, సావిత్రమ్మగారి మొహంలో అంత జబ్బులోనూ, క్షణకాలం సంతోషం కనిపించింది.

రెండు రోజుల తరువాత సావిత్రమ్మగారికి శాశ్వతంగా విశ్రాంతి దొరికింది. ఆవిడ అభీష్టం మిగతా పిల్లలకు తెలియచేసి భాస్కరరావు చేతుల మీదుగా సాగనంపారు. పది రోజులు అవగానే బయలుదేరుతున్న భాస్కరరావు దంపతులను ఇంకొన్ని రోజులుండమని అందరూ అడగగా, "పెద్దమ్మాయ్! నాయనా! అని పిలిచే గొంతు లేని ఇంట్లో ఉండలేమని" తమ అశక్తత వెల్లడించి ఊరికి బయలుదేరారు దంపతులు.

ఊరు చేరగానే, రమ భర్తని అడిగింది. ఎందుకలా విచారంగా ఉన్నారని?

"మీ అమ్మగారిని మనం సరిగ్గా అర్థం చేసుకోలేదేమో రమా! ఎవరికీ దక్కని గౌరవాన్ని నాకు అందచేశారు" అనగానే,

"ఎందుకండీ అలా అనుకుంటారు? మీ ఇద్దరూ కూడా ఒకరినొకరు సరిగ్గా అర్థం చేసుకున్నారు. ఆవిడ మనసునునుసరించి, ఆవిడ పిల్లల జీవితాలనుండి, అంత్యక్రియల వరకూ నిర్వర్తించారు. మీలాంటి కొడుకు కలగకపోయినా, మీ చేతుల మీదుగా దాటిపోవాలని ఆమె ఆశించింది. మీ ఇద్దరూ పుణ్యాత్ములే. ఆవిడ కడుపున పుట్టినందుకు, మీ చేయి పట్టినందుకు నేను ధన్యురాలినయ్యాను" అని కంట నీరు తుడుచుకుంటూ భర్తని అనుసరించింది. తల్లీ కూతుళ్ళిరువురూ స్థైర్యానికి మారుపేర్లు అనుకుంటూ, భార్యతోసహా స్వగృహోన్ముఖుడైనాడు భాస్కరరావు. ✵